## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

*సారంగాపూర్, ప్రభాతవార్త :* భారీ వర్షాలు కురుస్తున్నన్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. భారీ వర్షాలకు మండలంలోని స్వర్ణ ప్రాజెక్టు, వైకుంఠపూర్ ప్రాజెక్టులతోపాటు ఆయా గ్రామాల్లోని చెరువులకు వరద నీరు పోటెత్తుతుంది.

2 లో..


# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 28, జులై 2023 | 8 పేజీలు




# డేంజర్ జోన్‌లో.... కడెం ప్రాజెక్ట్

- చేతులెత్తిసిన అధికారులు, నాయకులు
- భయం గుప్పెట్లో 12 గ్రామాల ప్రజలు, దేవుడే కాపాడాలి మరి.
- ప్రాజెక్టుకు పెరిగిన వరద తాకిడి
- అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ ప్రజలు

వివరాలు 2 లో..

-ఎల్లంపల్లికి పోటెత్తిన వరద....



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

మొగులకు చిల్లి పడిందా అనే చందాన విస్తారంగా కురుస్తున్న వర్షాలకి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎగువన ఇచ్చోడ, బోథ్, ఉట్నూర్ ప్రాంతాలలో ఎన్నడూ లేని విధంగా గరిష్ట స్థాయిలో వర్షం కురుస్తుంది. ఇన్‌ఫ్లో ఎక్కువ అవడం, నాలుగు గేల్లు మొరాయించడం, అవుట్ ఫ్లో తక్కువ ఉండ ం అనుకున్నంత నీటిని దిగువకు పంపించే ప్రయత్నం చేయలేకపోతున్నారు. కడెం ప్రాజెక్ట్ డేంజర్ జోన్‌లోకి వెళ్ళనుందా.? అవుననే సంకేతాలు కనిపిస్తుఆన్నయి. ఇప్పటికే వాతావరణ శాఖ రెడ్ అల్టర్‌ను ప్రకటించింది. ఇదే స్థాయిలో గనుక ఎగువ ప్రాంతాలలో వర్షపాతం నమోదైతే కడెం ప్రాజెక్ట్‌కు ముప్పు తప్పదు. కొద్దిసేపటి క్రితమే మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి, ఎస్పీ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ సందర్శించడం జరిగింది. ఇన్‌ఫ్లో ఎక్కువై డేంజర్ లేవల్‌కు చేరడంతో చేసేదేమీ లేక అక్కడి నుండి వెళ్లిపోయారు. నాయకులు ప్రభుత్వ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రజలే అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని కోరారు. కడెం ప్రాజెక్ట్ లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలకు మరోసారి వణుకు పుట్టిస్తుంది. ప్రాజెక్ట్ దిగువన ఉన్న గ్రామాలు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి నెలకొంది. ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్ట్‌లోకి భారీగా వరద నీరు చేరడంతో జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టానికి(700 అడుగులు) దాటి పోయింది.



# డ్రైనేజి వ్యవస్థ స్తంభించకుండా చర్యలు చేపట్టాలి

2లో...

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

*మంచిర్యాల ప్రతినిధి,ప్రభాతవార్త :* భారీ వర్షాల కారణంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రిలో మురుగునీటి డ్రైనేజి వ్యవస్థ స్తంభించకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బతావత్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రైనేజి వ్యవస్థతో ఇబ్బంది ఏర్పడి మురుగునీరు బయటకు రావడంతో ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ అరవింద్ కలిసి పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రైనేజి వ్యవస్థలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ కమీషనర్,మున్సిపల్ ఇంజనీరింగ్ సమన్వయంతో నీరు లీకేజి కాకుండా మరమ్మతు పనులు చేపట్టాలని, అత్యవసర సేవల కింద నిధులు వెచ్చించి త్వరగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలోని సమీకృత జిల్లా శాఖల కార్యాలయ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని రోగులకు అందించే సేవలలో ఎలాంటి అతరాయం రాకుండా చూడాలని , డ్రైనేజీ వ్యవస్థను యుద్ద ప్రాతిపదికన పునర్దుధరించాలని అధికారులను దేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, వైద్యాధికారులు, మండల తహసీల్దార్ పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వరద ఉధృతి దృష్ట్యా ప్రజలు మరింత... అప్రమత్తంగా ఉండాలి

వివరాలు 2 లో..

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుండి వరదనీరు ఉధృతంగా వస్తుండంటంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జిల్లాలో గోదావరి నది, వాగులలో వరద నీటి ప్రవాహం అధికమవుతున్నందున గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ నగర్ ప్రాంతంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, డి.సి.పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, తహసీల్దార్ పిన్న రాజేశ్వర్, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు.

# పలు ప్రాంతాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్న దృశ్యం



కడెం ప్రాజెక్టును సందర్శించిన జిల్లా ఎస్పీ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసుశాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీగా చర్యలు తీసుకుంటా మని జిల్లా ఎస్పీ చల్లా ప్రవీణ్ కుమార్ అన్నారు.

2లో...

## ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రైనేజి వ్యవస్థ స్తంభించకుండా చర్యలు చేపట్టాలి

మంచిర్యాల ప్రతినిధి,ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** భారీ వర్షాల కారణంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రిలో ముగురునీటి డ్రైనేజి వ్యవస్థ స్తంభించకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బతావత్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రైనేజి వ్యవస్థతో ఇబ్బంది ఏర్పడి మురుగునీరు బయటకు రావడంతో ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్ర ప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ అరవింద్ కలిసి పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రైనేజి వ్యవస్థలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ కమీషనర్, మున్సిపల్



ఇంజనీరింగ్ సమన్వయంతో నీరు లీకేజి కాకుండా మరమ్మతు పనులు చేపట్టాలని, అత్యవసర సేవల కింద నిధులు వెచ్చించి త్వరగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలోని సమీకృత జిల్లా శాఖల కార్యాలయ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని రోగులకు అందించే సేవలలో ఎలాంటి అతరాయం రాకుండా చూడాలని , డ్రైనేజీ వ్యవస్థను యుద్ద ప్రాతిపదికన పునర్ధ ధరించాలని అధికారులను దేశిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, వైద్యాధి కారులు, మండల తహసీల్దార్ పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డేంజర్ జోన్‌లో కడెం ప్రాజెక్ట్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** ప్రాజెక్ట్ పై నుంచి వరద పొంగిపొర్లుతుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కడెం పెద్దూరు మండల కేంద్రంలోని కడెం నారాయణ రెడ్డి ప్రాజెక్ట్‌కు వరద నీరు పోటెత్తడంతో రికార్డు స్థాయిలో 3లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. ఉదయం 8 గంటలకు నీటిపారుదల శాఖ విడుదల చేసిన బులెటిన్ ప్రకారం ప్రాజెక్ట్‌కు 8,82,583 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. నీటి నిల్వ సామర్థ్యం 7.60 టీఎంసీలకు గాను 8.324 టీఎంసీలకు చేరుకుంది. మొత్తం 18 గేట్లలో 14 గేట్లను ఎత్తి





2.36 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను దిగువకు వదులుతున్నారు. అయితే జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్న నాలుగు గేట్లు పనిచేయక పోవడంతో స్థానికులు, అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఈ గేట్లు ఉన్న ప్రాజెక్ట్ నుంచి నీరు పొంగిపొర్లుతుంది. రెండు గేట్లకు కౌంటర్ వెయిట్ లేదు, మిగిలిన రెండు గేట్ల తాళ్లు తెగిపోయాయి. కొద్ది రోజుల క్రితం గేట్ల మరమ్మతులు ప్రారంభమైనా భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్నాయని సమాచారం. రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే ఏ.రేఖాశ్యామ్ నాయక్, కలెక్టర్ వరుణ్ రెడ్డిలు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఏడు గ్రామాల్లో నివసిస్తున్న 7వేల మందిని వీలైనంత త్వరగా పునరావాస శిబిరాలకు తరలించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ పొంగిపొర్లడంతో దేవుని గూడెం, రాంపూర్, మున్యాల, గోదావరిఖని గ్రామాలు భయాం దోళనకు గురువు తున్నాయి. గతేడాది జూలై 13న ప్రాజెక్ట్ 509,025,17 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. దాదాపు అన్ని గేట్లు ఎత్తి మిగులు జలాలను దిగువకు విడుదల చేశారు. గోదావరి ఉపనది అయిన కడెం నదిపై 1949లో అప్పటి హైదరాబాద్ ప్రభుత్వం గోదావరి ఉత్తర భాగంలో 68,150 ఎకరాల వ్యవసాయ పొలాలకు సాగునీరు అందించేందుకు ఈ ఆనకట్టను చేపట్టింది. దీనిని 1958లో ప్రారంభించారు. గురువారం ఉదయం నెలకొన్న పరిస్థితి పరిశీలిస్తే ప్రాజెక్ట్‌కు మొత్తంగా 18 వరద గేట్లు ఉండగా అందులో నాలుగు గేట్లు తెరుచుకుకోకుండా ఇంకా మొరాయిస్తున్నాయి. ప్రస్తుతం 14 గేట్ల ద్వారా నీటిని వదులుతున్నా వచ్చే వరద నీరు భారీగా చేరడంతో గేట్ల పై నుంచి నీరు ప్రవహిస్తుంది. ఇదే పరిస్థితిలో కొనసాగితే ముప్పు తప్పదన్న భావన స్థానికుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలోనే లోతట్టు ప్రాంతాల ప్రజలను సంబంధిత అధికారులు అప్రమత్తంగా చేశారు. గత ఏడాది వరద ఉద్ధృతి కారణంగా అపారనష్టం వాటిలినట్లు స్థానికులు చెబుతున్నారు.

**-ఎల్లంపల్లికి పోటెత్తిన వరద....**

ఎగువ ప్రాంతం నుంచి మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. కడెం జలాశయం నుంచి 31,638 క్యూసెక్కులు, గోదావరి పరీవాహక ప్రాంతంలోని వాగులు వంకలు ఉప్పొంగి ఎల్లంపల్లిలోకి 1.21 లక్షల క్యూసెక్కుకల వరద నీరు వస్తుంది. ఈ ప్రాజెక్ట్ గరిష్ట నీటి మట్టం 148 మీటర్లు కాగా ప్రస్తుతం 146.24కు చేరుకుంది. నీటి నిల్వ సామర్థ్యం 15.47 టీఎంసీలుగా నమోదైంది. అధికారులు 20 గేట్లు ఎత్తి 1.67 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## జిల్లాలో భారీవర్షాల నేపథ్యంలో పలు ప్రాంతలను సందర్శించిన జిల్లా ఎస్పీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసుశాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ చల్లా ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లాలో వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టులు, బ్రిడ్జిలు పూర్తిస్థాయిలో నీటమునిగిపోయి రాకపోకలు స్థంభించాయి కావున వాహనాలతో



దాటడానికి సాహసం చేయరాదని సూచించారు.



నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు, గడ్డెన్నవాగు ప్రాజెక్టు, స్వర్ణ ప్రాజెక్టు ఎగువ నుంచి వరదనీరు రావడంతో ప్రాజెక్టు నీటిమట్టం పెరగడంతో ప్రాజెక్టు గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కడెం ప్రాజెక్టు వద్ద నిర్మల్ జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిలు సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. జలమయమయ్యే ప్రాంతాలలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఎగువ నుంచి నీటి ఉధృతి ప్రమాదస్థాయిలో ప్రవహిస్తుండడంతో ప్రమాదాల భారిన దవకుండా జిల్లాలో వంతెనపై రాకపోకలను నిషేదించి బారికేడ్లు ఏర్పాటుచేశారు. ఎలాంటి ఆటంకాలు కలుగకుండా తక్షణమే ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారకు. అనుకోనివిధంగా ప్రమాదం



ఎదురైతే సహాయానికి వెంటనే డయల్ 100 చేయాలని, లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసువారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

సారంగాపూర్, ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయని అన్నారు. గురువారం స్వర్ణ ప్రాజెక్టును మంత్రి అల్లోల సందర్శించారు. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో గురించి ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్సారెస్పీతో పాటు జిల్లాలోని కడెం, గడ్డెన్నవాగు, స్వర్ణ ప్రాజెక్టులోకి భారీగా వరదలు వస్తుండడం వల్ల ముందే గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంత పరిధిలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండఆలని సూచించారు. జిల్లాలో వరదల సందర్భగా ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని పేర్కొన్నారు. వారివెంట మండల ఇంచార్జి పార్టీ పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి, అడెల్లి చైర్మెన్ అయిటి చందు, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ మాధవ్‌రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ రాజ్ మహమ్మద్, నాయకులు మల్లేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద ఉధృతి దృష్ట్యా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** అనంతరం హాజీపూర్ మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో చేరుతున్న వరదనీటిని డి.సి.పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, మంచిర్యాల నియోజవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, హాజీపూర్ మండల తహసిల్దార్ రాజలింగం, ప్రాజెక్ట్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన ప్రాజెక్ట్‌లు, వాగులలో వరదనీరు పెద్ద ఎత్తున చేరుతుందని, వరద పరిస్థితులలో ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటుందని, వరద పరిస్థితుల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్ట్‌లలోకి చేరుతున్న వరదనీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రాజెక్ట్ సామర్థ్యానికి అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై ఎపనపటికప్పుడు సమాచారం అందించాలని అధికారులు ఆదేశించారు. రాబోవు 2 రోజులు వర్ష సూచన ఉన్నందున అత్యవసర స్థితి నెలకొన్న అవకాశం ఉందని, అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజల రక్షణ కొరకు జిల్లాలో 12పునరావాస కేంద్రాలతో ఆపటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని, ప్రజల సహాయర్థం సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ నం:08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, సేవల నిమిత్తం ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ పరిస్థితులలో ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా కాచి చల్లార్చి వడపోసిన నీటిని త్రాగాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాలో 7 మున్సిపాలిటీలు, 311 గ్రామంపచాయతీలలో అధికారులు సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని 24 గంటల పాటు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అసరమైన చర్యలు చేపట్టాలని, తీవ్రమైన స్థితి ఏర్పడినట్లయితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**-విద్యుత్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు........**

జిల్లాలో ఎక్కడైనా విద్యుత్ స్థంభాలు క్రిందకి ఒరిగినా, విరిగిపోయినా, పడిపోయినా, విద్యుత్ తీగలు వ్రేలాడుతూన్న వెంటనే సమాచారం అందిచండం కోసం కంట్రోల్ రూమ్‌నం. 7901628369 ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తక్షణ చర్యలు చేపడతారని తెలిపారు.

**-ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు.....**

చెన్నూర్ మండలం పొక్కూర్ గ్రామంలో బ్యాక్వాటర్ వస్తున్నందున జిల్లా కలెక్టర్ డి.సి.పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, చెన్నూర్ మండల తహసిల్దార్ దేశ్‌పాండేతో కలిసి పరిస్థితిని పర్యవేక్షించి లోతట్టు ప్రాంతాల గ్రామస్థులను యుద్ద ప్రాతిపదికన చర్యలు చేపట్టి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతరం బతుకమ్మ వాగును పరిశీలించి ప్రజల రక్షణ కొరకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. ప్రత్యేక అధికారి నియామకం జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితులను పర్యవేక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాల మేరకు జిల్లాకు ప్రత్యేక అధికారి రాష్ట్ర శిశు సంక్షేమశాఖ కమీషనర్ భారతి హోళికేరి నియమించింది. ఎస్.టి తండా, గొల్లవాడలో మాలసంఘం భవనం, ధరాన్మరం గ్రామంలో గోండుగూడలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మంచిర్యాల పట్టణంలోని ఎన్.టి.ఆర్ నగర్‌లో భవన్ నిర్మాణ కార్మిక సంఘ భవనం, దండేపల్లి మండలంలోని గుడిరేవు గ్రామంలో ఎస్.సి కాలనీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ద్వారక గ్రామంలో మజీద్ వాడలో ప్రాథమికోన్నత పాఠశాల, చెన్నూర్ పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాల్, హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామంలో పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 970 మందికి పునరావాసం కల్పిచడం జరిగింది.

# నామమాత్రపు ఫీజుతో నాణ్యమైన విద్య

**-మంచిర్యాల కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ వి.శోభన్‌బాబు**

నస్పూర్, ప్రభాతవార్త



కేంద్రీయ విద్యాలయాల్లో బాలావాటిక నుంచి 12వ తరగతి వరకు నామమాత్రపు ఫీజుతో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ భావి భారత పౌరులను తయారు చేస్తున్నట్లు మంచిర్యాల కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ వి.శోభన్ బాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధానం ప్రారంభమైన మూడేళ్ల పూర్తవుతున్న సందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాల్లో ఒకటి నుండి 8వ తరగతి వరకు విద్యార్థులకు హిందీ, ఇంగ్లీష్ మాధ్యమంలోనే కాకుండా విద్యార్థులకు అర్థమయ్యేలా మాతృ భాషలో పాఠాలు బోధించనున్నట్లు తెలిపారు. 1963లో ఏర్పాటైన కేంద్రీయ విద్యాలయాల సొసైటి నేడు దేశంలో పాఠశాల విద్యనంది చండంలో అగ్రగామిగా నిలుస్తున్నదన్నారు. నూతన విద్యావిధానంలో దాదాపు 500 కేంద్రీయ విద్యాలయాల్లో 5 నుండి 6 సంవత్సరా లలోపు పిల్లలకు 'బాల వాటిక' అనే ప్రత్యేక ప్రోగ్రాంతో నాణ్యమైన విద్యను అందించడం జరుగు తుందన్నారు. 2025వ సంవత్సరం వరకు 3వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కనీస భాష, గణిత సామర్థ్యాలు ఉండేలా కేంద్ర ప్రభుత్వం నిపుణ్ భారత్ మిషన్ స్థాపించిందని, కేంద్రీయ విద్యాలయం ఆ దిశగా ముం దుకు సాగుతుందన్నారు. విద్యార్థులకు అన్ని విషయాలపై పరిజ్ఞానం వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రిష్ణారావు, పూనమ్ శుక్లా, సవిత చౌబే, భాస్కర్, నగేష్. రాహుల్, హరిత, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త



## అధిక వర్షపాతం ఉన్నందున ప్రజలందరూ జగ్రత్తగా ఉండాలి

**-మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేట మున్సిపల్ పట్టణ పరిధిలోని ప్రజలు అవసరం ఉంటేనే బయ టకు వెళ్లాలని మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల పట్టణంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అని ముందస్తు చర్యలు చేపట్టామని, అత్యవసర సహాయం కోసం మున్సిపల్ సిబ్బందికి విధుల నిర్వహనకు ఆదేశాల జారీ చేశామన్నారు. నివాసయోగం లేని ఇండ్లను గుర్తించి సురక్షిత ప్రదేశాలకు వెళ్లవల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అత్యవసర పరిస్థితిలో 24 గంటల సేలు పొందుటకు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ 7680944326ని సంప్రదించాన్నారు.

## వదరలలో సహాయానికి సిద్ధంగా ఉన్న ఉన్నం పూర్ణ యువసేన సభ్యులు

జన్నారం, ప్రభాతవార్త



ఇటీవల మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జన్నారం మండల కేంద్రంలోని బాదంపల్లి వెళ్లే దహదారి తెగిపోవడంతో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మరమ్మత్తులు చేస్తుండగా విషయం తెలుసుకున్న బాదంపల్లి, పుట్టిగుడ గ్రామాలకు చెందిన పూర్ణ యువసేన సభ్యులు గురువారం సాయంత్రం స్వచ్ఛందంగా వెళ్లి అట్టి రోడ్డుకు చేస్తున్న మరమ్మత్తుల కార్యక్రమంలో పాల్గొని తమ సేవా గుణాన్ని చాటారు అనంతరం పూర్ణచందర్ నాయక్ యువసేన సభ్యులు మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలకు వరద సమాయం అందించడానికి సిద్ధంగా ఉఆన్నమని తమ సేవలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండలంలోని బాదంపల్లి, పుట్టిగూడ గ్రామాల బదావత్ పూర్ణచందర్ నాయక్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని పెద్ద వాగు, గుండి వాగును డిఎస్పి శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. వరద ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేశామని, వరద ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లో వాగులు దాటవద్దని అన్నారు. ఎలాంటి ఆటంకాల కలగకుండా తక్షణమే ముందస్తుచ ర్యలు తీసుకుంటామన్నారు.



## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రావు పాటిల్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు, రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారకు. కుంటలు, చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్లకూడదు. రైతులు పొలాల్లో విద్యుత్ స్థంభాల వద్ద వైర్లతోని దూరంగా ఉండాలని కోరారు. రానున్న మరో రెండు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. అత్యవసరం అయితే తప్పా బయటకు రావొద్దని మోహన్‌రావు పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టులపై నిర్లక్ష్యం విడనాడలి

**... జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**

**... టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్**

వాంకిడి, ప్రభాతవార్త :



జర్నలిస్టులపై ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుద్ రహమాన్ అన్నారు. వాంకిడి మండలంలో జర్నలిస్టులతో కలిసి దశల వారిగా ఆందోళనలో భాగంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇచ్చి ఆరోగ్య కార్డులు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం కేసిఆర్‌కు పోస్టు కార్డులు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు సీఎం కేసిఆర్ ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేదని వెంటనే అర్హులైన జర్నలిస్టులదరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు హెల్త్ కార్డులు సరిగా అమలు కాకపోవడంతో జర్నలిస్టులు ఆరోగ్యపరంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే జర్నలిస్టుల హెల్త్ కార్డులు జరిగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ంష్ట్ర వ్యాప్తంగా పదివేల పోస్టు కార్డుల ద్వారా టీయూడబ్ల్యూజే సంఘం సీఎం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని జిల్లాలోని జర్నలిస్టులు పోస్ట్ కార్డుల ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి దేవునూరి రమేష్, టీయూడబ్ల్యూజే సభ్యులు జర్నలిస్టులు రవికుమార్, రాంబాబు, తిరుపతి, అరున్, ముస్తఫా, తదిరతులు పాల్గొన్నారు.

## చెరువులు, కందకాలు కబ్జాలతోనే నీటమునిగిన నిర్మల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆయన అనుచరులు చెరువులు, కందకాలు, కుంటలను కబ్జాలు చేయడంతోనే నిర్మల్ పట్టణం మళ్లీ నీటమునిగిందని ఉద్యమ నేత కాంగ్రెస్ నాయకులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. భారీ వర్షాలతో నీట మునిగిన జిల్లా కేంద్రంలోని మంచిర్యాల ఎక్స్ రోడ్, శాంతినగర్, రవినగర్, విద్యానగర్, జీఎన్ఆర్ కాలనీ, విశ్వనాథ్ పేట్, వైఎస్ఆర్ నగర్, కాలలలో గురువారం రోజు శ్రీహరిరావు పర్యటించారకు. నీట మునిగిన కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గొలుసుకట్టు చెరువులను కబ్జాచేసి ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్లలో అక్రమంగా కట్టడాలు నిర్మించడంతో భారీ వర్షాలతో రోడ్లన్నీ జలమయమై ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. నీట మునిగిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు ఎలాంటి సహాయక చర్యలు చేపట్టలేదని విమర్శించారు. గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకోవడంలో జిల్లా యంత్రాంగం విఫలమైందని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్పందించి నాళాలపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు.

## భారీ వర్షాలతో జన జీవనం అస్తవ్యస్తం

**-భారీగా దెబ్బతిన్న రోడ్లు, పంటలు**

**-పంటపొలాల్లో భారీగా చేరిన నీళ్లు**

**-గంటల కొద్ది విద్యుత్ అంతరాయం**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



గత రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నడంతో పంటలు, రోడ్లు భారీగా దెబ్బతిన్నాయి. జనజీవనం స్తంభించిపోయింది. మండలం లోని వాడగావ్, ము త్నూర్, లింగపూర్, డొంగర్ గావ్ పలు గ్రామాల్లో కల్వర్టులు, బ్రిడ్జిలు కూలి రాకపోకలకు తీవ్ర అంత రాయం కలిగింది. దీంతో పలు గ్రామాలకు బాహ్య ప్రపంచానికి లింకులు తెగిపోయాయి. భారీ వర్షాలతో అడక్కడక్కడ వైర్లు తెగిపోయాయి. వాటిని విద్యుత్ శాఖ అధికారులు గుర్తించి మరమ్మతులు చేపడుతున్నారు. చెరువులు, వాగులు నిండి పొంగిపొర్లడంతో నిండు కుండల దర్శన మిస్తున్నాయి. భారీ వృక్షాలు సైతం నేలకొరిగాయి. వాగులు, చెరువులు వద్ద చేపల వేటకు వెళ్లవద్దని పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. భారీ వర్షాల మూలంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు సూచనలు చేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం సర్వే నిర్వహించి ఆదుకోవాలని రైతులు తెలిపారు..

# బెల్లంపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

బెల్లంపల్లి, ప్రభాతవార్త

భారతీయ జనాతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కోడి రమేష్ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని అర్హులైన నిరుపేదలతో అర్డివో కార్యాలయ సిబ్బంది ఏ.ఓ పుష్పలతకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దరఖాస్తులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు రఘునాథ్ పట్టణ అధ్యక్షులు కోడి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని చెప్పి గద్దెనెక్కిన బిఆర్ఎస్ ప్రభుత్వం బెల్లంపల్లి నియోజకవర్గంలో గాని మంచిర్యాల జిల్లాలోగాని ఏ ఒక్క నిరుపేదకు ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు డబుల్ బెడ్ రూమ్ పేరుతో



డబుల్ మోసం చేసి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వెంటనే పూర్తి చేసి ఇవ్వని ఎడల వచ్చే శ్రావణ మాసంలో అర్హులైన నిరుపేదల అందరికీ ఆ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సామూహికంగా అప్పగిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి కనకం విజయ్, పట్టణ ఉపాధ్యక్షులు మేకల రాజశేఖర్, అడిచర్ల రామ్‌చందర్, ముడి మడుగుల శ్రీనివాస్, మోటగారి రాజేష్, ముత్తునూరి నాగరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సభను రాజనర్సు, సీనియర్ నాయకులు రేవల్లి రాజలింగు, మహిళా మోర్చా పట్టణ సీనియర్ నాయకులు రేవల్లి రాజలింగు, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు గోమాస కమల, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు పీక లక్ష్మణ్ కార్యకర్తలు బెల్లంపల్లి పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## గోదావరి పరివాహక ప్రాంతాలను
## పరిశీలించిన గడ్డం శ్రీనివాస్

దండేపల్లి, ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. కడెం ప్రాజెక్ట్ గేట్లు మొత్తం ఎత్తడంతో ప్రమాద స్థాయిలో గోదావరి నది ప్రవహించడంతో దండేపల్లి మండలంలో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. గురువారం ద్వారక, గుడిరేవు గోదావరి నదిని ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, తహసీల్దార్ హనుమంతరావు, వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, ఎస్ఐ కె.ప్రసాద్, ఆర్ఐ రంజిత్ పరిశీలించారు. 2022లో గోదావరి ఉదృతంగా ప్రవహించి ద్వారకలోని మసీదు వాడకు నీరు వచ్చింది. ప్రస్తుతం గోదావరి ఉదృతంగా ప్రవహించడంతో మసీదు వాడలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ద్వారక ఉపసర్పంచ్ సద్ది ప్రతాప్, నాయకులు గడ్డం రామ్‌చందర్, రాస శ్రీనివాస్, శంకర్ రావు ఉన్నారు.

## భారీ వర్షానికి కూలిన ఎస్సీ వసతి
## గృహం ప్రహరీ గోడ

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి పట్టణం లోరి ఎస్సీ బాలికల వసతి గృహం ప్రహారీ గోడ గురువారం కూలి పోయింది. వసతి గృహం ప్రహారీ గోడను ఆనుకొని ఉన్నటు వంటి మున్సిపల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లోని ఒక పెద్ద వృక్షం వర్షానికి ఒక్కసారిగా కూలిపోవడంతో దాని వేర్లు వసతి గృహం గోడల వరకు వ్యాప్తి చెంది ఉండటంతో అదేవిధంగా నిర్మాణ పనులు జరుగుతుండటం కూడా కారణమై ఉండవచ్చని జిల్లా దళిత అభివృద్ధి శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. కాగా వసతి గృహం ప్రహారీ గోడ కూలిన సంఘటనపై జిల్లా దళిత అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి ఆదేశాలతో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ వసతి గృహాన్ని సందర్శించి, పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా త్వరలోనే ప్రహారీ గోడ నిర్మాణానికి తగిన చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు. కాగా, ఈ ప్రమాదంలో విద్యార్థులకు ఎటువంటి నష్టం జరుగలేదు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూ ఓ వెంట వసతి గృహ సంక్షేమాధికారి తిరుమల సిబ్బంది ఉన్నారు.

## గండి పడిన ఓర్రెను పూడ్చించిన
## సర్పంచ్ జక్కు భూమేష్

జన్నారం, ప్రభాతవార్త

గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వదర పోటేత్తడంతో మండలంలోని పోనకల్ గ్రామ శివారులో గల బాదంపెల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో ఒర్రెకు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. గండి పడ్డ విషయం తెలుసుకున్న పోనకల్ గ్రామ సర్పంచ్ జక్కు భూమేష్ ఒర్రె వద్దకు వెళ్లి సందర్శించారు. వెంటనే దీనిని పూడ్చాలని ఉద్దేశతో ఉసికెను తెప్పించి అక్కడ ఉన్నటువంటి గ్రామ సభ్యుల సహాయంతో సంచులలో ఇసుకని నింపించి తెగిపోయిన ఒర్రెగండి వద్ద పోయించారు. వరద చేరకండ, ఏ సమస్య రాకుండా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యావసరమైతేనే బయటకు రావాలని తెలియజేస్తూ అడిగిన వెంటనే సహాయం అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వెంటనే స్పందించి గండిని ఉడ్చివేపించిన సర్పంచ్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతా కార్యదర్శులు రాహుల్, సంతోషన, ఏఎస్ఐ సురేష్, పోలీస్ సిబ్బంది, బాదంపెల్లి పోనకల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## లక్షెట్టిపేట హాలో మండలంలోని గ్రామల
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -లక్షెట్టిపేట సిఐ కృష్ణ

లక్షెట్టిపేల, ప్రభాతవార్త



ఇటీవల కురుస్తున్న వర్షాల పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండా లని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కృష్ణ సూచి ంచారు. బుధ వారం రాత్రి నుండి గురు వారం ఉదయం వరకు వర్షం ఉధృతి పెర గడంతో మండలంలోని పోతపల్లి, కొమ్ముగూడెం, దౌడేపల్లి, వెంకట్రావ్‌పేట్‌లలో వాగులు, చెరువులు నిండు కుండల్లా మారాయి. ముఖ్యంగా పోతపల్లి గ్రామానికి వెళ్లేలో లెవెల్ వంతెన మునిగిపోడంతో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో సిఐ ఆదేశాల మేరకు రాత్రి పోలిసులు పోతపల్లి వంతెన వద్ద వరద ఉదృతి పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ హెచ్చరిక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. గ్రామస్థులు పరిస్థితిని అర్థం చేసుకుని పోలీసులు సహకరించాలని సీఐ కృష్ణ ప్రజలను కోరారు. ఏదైనా అత్యవసర సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా 100కి కాల్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ప్రజలకు సూచించారు.

## వ్యక్తిగత భద్రతపై
## అవగాహన కార్యక్రమం

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-న్యూటెక్ గడిపై 'నాభద్రత-నా బాధ్యత, నా భద్రతే- నా కుటుంబ భద్రత అంశలో భాగంగా వ్యక్తిగత భద్రత పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి రీజియన్ జీయం(రక్షణ)కె.హరి నారాయణ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. గనుల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై ఉద్యోగులందరికి అవగాహన ఉండాలని ఆయన పేర్కొన్నారు. నిర్లక్షనయంతో కాకుండా నైపుణ్యంతో తమ బాధ్యలతను పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో తొందరపాటుకు అవకాశం ఇవ్వకూడదని పేర్కొన్నారు. మానవ తప్పిదాలతో ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు, గ్రూప్ ఇంజనీర్ రవి చరన్, గని ఓస్‌వోఎం ఇ.స్వామి రాజు, రక్షణాధికారి కొట్టె రమేష్, పిట్ కార్యదర్శి ఎం.జంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు
## పొంగిపోతున్న వరద నీరు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

ఎడతెరపు కురుస్తున్న భారీ వర్షానికి పట్టణంలోని రోడ్లు, కాలువలు మొరీలు, వరద నీటితో పొంగిపొర్లుతున్నాయి. ప్రజలు ఆరోగ్య రీత్యా,



అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కేంద్రంనికి వెళ్లే దారి ప్రమాదకరంగా మారింది. ఈ వర్షం ఇలానే కొనసాగితే పలు కాలనీలు, ఇండ్లలోకి నీరు చేరే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ముందుచూపు లేక ఈ పరిస్థితికి కారణమయ్యారని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు ఇంటి, వ్యాపార పన్ను వసూళ్లలో ముందుండి పట్టణ అభివృద్ధి వెనకడుగు వేస్తూ ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నారని అటు, సింగరేణి, ఇటు మున్సిపాలిటీలో భాగంగా ఉన్న రామకృష్ణాపూర్, క్యాతన్‌పల్లి పట్టణాన్ని ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

## కండ్లే గంగవ్వ సేవలు వెలకట్టలేనివి

జన్నారం, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన కండ్లె గంగవ్వ అనే మహిళ ఇటీవల మృతి చెందింది. ఆమె కవ్వాల్ గ్రామంలో మంత్రసానిగా వందల మంది పిల్లలకు పురుడు పోసింది. మంత్రసానిగా ఊరికి మంచి సేవ చేసింది. ఒక సామాజిక కార్యకర్తగా ఆమె చేసిన సేవలు మరులేనివని బిఆర్ఎస్ జిల్లా నాయకురాలు జాదవ్ సుమన్ బాయ్ అన్నారు. వారు గురువారం రోజున కవ్వాల్ గ్రామంలో గంగవ్వ కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల కార్యదర్శి రాజన్న, రవి, ఆరే లక్ష్మణ్, బానవత్ వినోద్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి స్థంభించిన జనజీవనం..!

**- పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు**

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన**

*ముధోల్, ప్రభాతవార్త :*

ముధోల్ నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి జనజీవం స్థంభించిపోయింది. భారీ వర్షాలకు గ్రామాల్లోని రోడ్డు సైతం దెబ్బతిన్నాయి. గ్రామాల్లోని వాగులు, వంకలు, చెరువులు, పొంగిపొర్లడంతో పంట పొలాల్లో నీళ్లుచేరి పంట నష్టం జరిగింది. బాసరలోని గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. అదేవిధంగా ముధోల్‌లోని సాయి మాధవ్‌నగర్‌లో వర్షపు నీరు భారీగా చేరడంతో చెరువును తలపించింది. ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ముధోల్,



తానూర్ మండలాల్లోని పలు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కు కున్నాయి. లోలెవల్ వంతెనల నుంచి భారీగా వర్షపు నీరు ప్రవహించడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. గ్రామాల్లోని రోడ్లపై భారీ వర్షానికి గుంతలు ఏర్పడ్డాయి. రోడ్లు దెబ్బతినడంతో వాహన చోదకులు, ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. భారీ వర్షానికి ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు రెండు రోజులపాటు సెలవులు సైతం ప్రకటించింది. అధికార యంత్రంగంసైతం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలుగ కుండా ఎప్పటి కప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటున్నారు. కిందిస్థాయి సిబ్బంది సైతం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అన్నిశాఖల అధికారులు సమ న్వయం చేసు కుంటూ ముందుకెళ్లాలని ఉన్నతాధి కారులు ఆదేశించారు. మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. గ్రామాల్లోని అంతర్గత రోడ్లు సైతం చిత్తడిగా మారాయని ప్రజలు పేర్కొంటున్నారు. వివిధ మండలాల్లో సైతం భారీ వర్షాలకు వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. భైంసా-బాసర రహదారిపై బిద్రెల్లి గ్రామం సమీపంలో నీళ్లు పొంగి పొర్లుతున్నాయి.



## అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్యం వల్లే కడెంకు ఈ దుస్థితి

*కడెం, ప్రభాతవార్త :*



హైదరాబాద్‌లో బీజేపీ పార్టీకి చెందిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉండగా కార్యక్రమాలను రద్దుచేసుకుని, రమేష్ రాథోడ్ కడెం ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. కడెం ప్రాజెక్టును గురువారం రోజున రమేష్ రాథోడ్ సందర్శించి మాట్లాడారు. కడెం ప్రాజెక్టు ఎగువన గురువారం కురిసిన వర్షాలకు భారీగా వరదనీరు వచ్చి చేరడంతో నాలుగు గేట్లు మొరాయించడంతో కడెం ప్రాజెక్టు డేంజర్ జోన్‌లోకి వెళ్లింది అని అన్నారు. ఇంద్రకరణ్‌రెడ్డి కేవలం నిర్మల్ నియోజకవర్గానికి మాత్రమే మంత్రిగా, రేఖానాయక్ నియోజకవర్గ కమీషన్‌లకు మాత్రమే ఎమ్మెల్యేగా కొనసాగుతుండడంతో కడెంకు ఈ దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. పునరావాస కేంద్రాలను పరిశీలించి ముంపుకు గురైన రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకనైనా పరిస్థితి మారకుంటే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇందులో దస్తురాబాద్ మండల బీజేపీ నాయకులు ఉన్నారు.

## ప్రమాద వశాత్తు వాగులో పడి ఒకరి మృతి

*చింతలమానేపల్లి, ప్రభాతవార్త :*



మండలంలోని గూడెం గ్రామానికి చెందిన మండిగ చిన్ను (62) అనే వ్యక్తి శివపల్లి వాగులో మునిగి ప్రమాద వశాత్తు గురువారం మృతిచెందాడు. ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం. మండిగ చిన్ను బుధవారం తన చేను శివపల్లి శివారు ప్రాంతంలో ఉండగా ఆ చేనును చూసి వస్తానని ఇంట్లో వారికి చెప్పి వెళ్లగా సాయంత్రం వరకు కూడా ఇంటికి రాకపోవడంతో కుటింబీకులు ఆయన ఆచూకి కోసం సాయంత్రం వరకు వెతికారు. ఆయన ఆచూకి దొరకకపోవడంతో గురువారం శివపల్లి వాగు సమీప ప్రాంతంలో వెతకగా ఆయన మృతదేహం లభ్యం అయింది. దీంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా గురువారం జిల్లా కలెక్టర్, ఎస్పి వరదలను పరిశీలించేందుకు మండల పర్యటకు వచ్చిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూడడం వల్ల గ్రామంలో మండల అధికారుల తీరుపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## పీఆర్‌వో మణికంఠ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



గురువారం రోజున ఎమ్మెల్యే ఆజ్మీర రేఖా శ్యామ్ నాయక్ పిఆర్‌వో మణికంఠ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే దంపతులు ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ మణికంఠచే కేక్‌కట్ చేయించి మణికంఠకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. భవిష్యత్తులో అనుకున్న విజయాలు అన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ యువసేన సభ్యులు, వ్యక్తిగత సిబ్బంది మణికంఠకు శుభాకాంక్షలు తెలిపారు.

## అధిక వర్షాలతో రాకపోకలకు అంతరాయం

**... పంట నష్టపోతుందని రైతుల ఆవేదన**

**.. జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచన**

*పెంచికల్‌పేట్, ప్రభాతవార్త :*



పెంచికల్‌పేట్ మండలంలోని పలు బుధవారం కురిసిన అధిక వర్షాల వల్ల పలు గ్రామాలకు రవాణా సౌకర్యంలో ఆటంకం ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు. పెంచికల్‌పేట్ మండలంలోని అగర్‌గూడా గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై నుండి వరద నీరు పారి గంటల పాటు రవాణాకు అంతరాయం కలిగింది. అలాగే బొంబాయి గూడా గ్రామం పంచాయతీలోని ఎర్రగుంట గ్రామానికి వెళ్లాలన్న ఉచ్చమల్ల వాగు నీరు తగ్గే వరకు వేసి చూడాల్సిందే. పెద్ద వాగు పరిహార ప్రాంతంలోని పంటలు నీటి మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరద తీవ్రతను జిల్లా వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు సందర్శించి ప్రజలకు అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజలను అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. అలాగే పరిస్థితులను ఉన్నత అధికారులకు తెలియజేయాలని సూచించారు. వీరి వెంట స్థానిక మండల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## జిల్లా ప్రత్యేక అధికారిగా ముషారఫ్ ఫారూఖీ అలీ

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ప్రత్యేక అధికారిగా ఎక్సైజ్‌శాఖ కమీషనర్ ముషారఫ్ అలీని నియమించింది. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా యంత్రాంగానికి సహకరించేందుకు ప్రత్యేక అధికారిగా నియమించారు. జిల్లాలో పనిచేసిన అనుభవం ముషారఫ్ అలీకి ఉండడంతో ఈ నియామకం చేశారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి

*కుభీర్, ప్రభాతవార్త :*



ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాజెక్టుకి ఈ పరిస్థితి ఏర్ప డిందని నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పొదు టూరి సతీష్‌రెడ్డి అన్నారు. భారీ వరద నేపథ్యంలో కడెం ప్రాజెక్టు సందర్శించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే రేఖానాయక్‌లు ప్రాజెక్టుని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యేలకి వ్యతిరేకంగా గో బ్యాక్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసిన కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డితో పాటు పలువురిని పోలీసులు అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో చేయాల్సిన పనులను ఇప్పటి వరకు కూడా పూర్తి చేయలేదు అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కడెం ఆయకట్టుకింద ఉన్న ప్రజల్ని ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. గత ఏడాది కూడా ఇలానే వరదలు వచ్చి ప్రజలు తీవ్ర స్థాయిలో నష్టపోయారు అని ఈ ఏడాది కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో మళ్లీ పునరావృతం అవడం సిగ్గుచేటని అన్నారు. అక్రమ అరెస్ట్‌లకి భయపడేది లేదని వెంటనే పనులు చేపట్టి ప్రాజెక్టుకి మరమ్మత్తులు చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఇందులో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, రఫిక్, రహీమ్, బబ్లు, రాజన్న తదితరులు ఉన్నారు.

## మీకు బాధ్యత లేదా ..?

**.. సంవత్సరంన్నర గడుస్తున్నా అందని ప్రమాద భీమా**

**...విద్యుత్‌శాఖ అధికారులపై సర్వసభ్య సమావేశంలో మండిపడ్డ సర్పంచ్**

*కెరమెరి, ప్రభాతవార్త :*




గత సంవత్సరంరన్నర క్రితం కెరమెరి మండలం అనార్పల్లి గ్రామానికి చెందిన మారుతి అనే యువకుడు సుల్తాన్‌గూడ ఒక పెళ్లి వేడుకలలో విద్యుత్ ఘాతంలో మృతి చెందాడు. ఆ పేద యువ కుడికి కుటుంబం ప్రమాద భీమాకు దరఖాస్తు చేసుకుని సంవత్సరంన్నర గడుస్తున్నా నేటి వరకు ప్రమాద భీమా మంజూరు కాక పోవడంతో విద్యుత్‌శాఖ సబ్ ఇంజనీర్ రమేష్‌ను అనార్‌పల్లి సర్పంచ్ శేషారావు ప్రమాద బీమా ఎందుకు మంజూరు చేయలేదు మీకు బాధ్యత లేదా అని నిలదీశారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ పెందూర్ మోతిరామ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ సబ్ ఇంజనీర్ రమేష్ తమ నివేదిక వినిపిస్తుండగా కెరమెరి ఎఫ్ఆర్ఓ మజారుద్దీన్ సంవత్సరం కాలంగా తన క్వార్టర్‌లో విద్యుత్ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నానని, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని అప్లై చేసుకున్న కనెక్షన్ ఇవ్వట్లేదని వాపోయారు. ఈజీఎస్ ఏపీఓ మాట్లాడుతూ హరితహారంలో మూడు లక్షల మొక్కలను రోడ్డుకు ఇరువైపులా ప్రతి గ్రామ పంఆచయతీలో నాటామన్నారు. ప్రతీ చిన్నకారు రైతులకు ఎస్‌సీ,ఎస్‌టిలకు ఉచితంగా పండ్ల మొక్కలు ఇవ్వనున్నట్లు తెలిపారు. బీసీలకు 90శాతం సబ్సిడి ఉచితంగా 10 శాతం డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ హట్టి గ్రామంలో కట్టాల్సిన అంగన్వాడీ భవనాన్ని, పట్టిగూడాలో గ్రామంలో కట్టాలని హట్టి గ్రామంలో గర్భిణి స్త్రీలు, బాలింతలు సుమారు 5 కిలోమీటర్ల దూరం నడిచి పోషకాహారం తీసుకోలేక పోతున్నారని , గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నిర్మించాలని సభ దృష్టికి తీసుకోచ్చారు. ఎంపిటిసి ఇఫ్తేకార్ అహ్మద్ మాట్లాడుతూ మండలంలోని గిరిజన ఇతరులకు రైతుబంధు, రైతు భీమా కల్పించేలా తీర్మాణం చేయాలని కోరారుఈకార్యక్రమంలో జడ్పిటిసి దుర్పతాబాయి, ఎంపిడిఓ మహేందర్, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో కేస్లాపూర్‌ను విజయవంతం చేయండి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త: చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ హోదా రద్దు చేయాలని ఆదివాసీ తొమ్మిది తెగల నాయకులతో ఈనెల 30 తేదీన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆదివాసీ తొమ్మిది తెగల జిల్లా సమన్వయకర్త సిడాం భీంరావు అన్నారు. ముత్నూర్ గ్రామంలోని జైస్వాల్ పంక్షన్ హాల్‌లో సార్మెడిలు, పటేల్‌లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని గత



ఏడు సంవత్సరాల నుంచి ఉద్యమం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరిని నిరసిస్తూ మళ్లీ దశ ఉద్యమం ప్రారంభించడానికి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక నిర్వహణ జరుగుతుందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి తొమ్మిది తెగల ఆదివాసీలు అన్ని ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై చలో కేస్లాపూర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షుడు అర్క ఖమ్ము, జిల్లా గౌరవ అధ్యక్షుడు తుంరం జుగాది రావు, ముత్నూర్ సర్మేడి, మెస్రం వెంకట్‌రావు, కేస్లాపూర్ సర్‌మేడి తొడసం నాగోరావు, ఇంద్రవెల్లి రగల్ జెండా కమిటీ అధ్యక్షుడు మెస్రం నాగ్‌నాథన, ఇంద్రవెల్లి రగల్ జెండా కమిటీ ప్రధాన కార్యదర్శి, జిల్లాలోని వివిధ రాయి సెంటర్ల సార్ మేడీలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## బ్రో మూవీ హీరోను కలిసిన కార్తీక్



ఆదిలాబాద్, ప్రభాతవార్త: గురువారం బ్రో మూవీ కథానాయకుడు సుప్రీం హీరో సాయి ధరంతేజ్ ఆదిలాబాద్ జిల్లా పవన్ కళ్యాన్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జక్కుల కార్తీక్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్‌లో మూవీ రిలీజ్‌పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్రో మూవీ మంచి విజయం సాధించాలని కోరారు.

## కుంటాల జలపాతాన్ని కమ్మేసిన కుప్టివాగు

నేరడిగొండ, ప్రభాతవార్త:



రాష్ట్రంలోనే ఎత్తైన జలపాతంగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుంటాల జలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీగా కురుస్తున్న వర్షాలకు కుప్టి వాగు వంతెనను తాకి ఉప్పొంగి ప్రవహించి కుంటాల జలపాతాన్ని కమ్మేయడంతో జలపాతం ఉగ్రరూపం దాల్చింది. అంతేకాకుండా గతంలో ఎన్నడూ లేని విధంగా జలపాతం కనిపించకుండా పొంగిపొర్లుతోంది. భారీ వర్షాల దాటికి జలపాతం వద్ద పెనూ ప్రమాదం పొంది ఉంది. ఈ నేపథ్యంలో జలపాతం వద్దకు సందర్శకులను నిలిపివేస్తున్నారు.

## వరదలో మునిగి ఆవు గేదె మృతి



నేరడిగొండ, ప్రభాతవార్త: మండల కేంద్రంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పలు కాలనీలో వరద పోటెత్తింది. మండల కేంద్రానికి చెందిన ఎస్‌కె వకీల్ అనే వ్యక్తి ఆవు, గేదె వరదలో మునిగి మృతి చెందాయి. ఇవి మృతి చెందడాన్ని చూసి ఆయన కన్నీటిపర్యంతమయ్యాడు. వీటి విలువ దాదాపు 80వేలు ఉంటుందని ఆయన వాపోయారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఈస్‌గాం ఎస్ఐ రమన్‌కుమార్

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :** సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఈస్‌గాం ఎస్ఐ రమన్‌కుమార్ అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం టీటీడబ్ల్యూఆర్ఈస్ హాస్టల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, సీఈఐఆర్ఐఆర్ పోర్టల్ , సైబర్ క్రైమ్స్, బ్యాంకు, ఆన్‌లైన్, ఓటీపీ, ఈ-కామర్స్ మోసాలు, డయల్ 1930, డయల్ 100 షీటీమ్ కేరీర్ మార్గదర్శకాలు, విద్య మరియు క్రీడలు మొదలైన వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హీరామన్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుల్ పోచన్న, నాయక్, సిబ్బంది ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు వచ్చిన హామీలు నెరవేర్చాలి

### టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త : సీఎం కేసీఆర్ పాత్రికేయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుద్ రహమాన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డుల ద్వారా విన్నవించారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేదని వెంటనే అర్హులైన జర్నలిస్టులదరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు హెల్త్ కార్డులు సరిగా అమలు కాకపోవడంతో జర్నలిస్టులు ఆరోగ్యపరంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే జర్నలిస్టుల హెల్త్ కార్డులు జరిగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పదివేల పోస్టు కార్డుల ద్వారా టీయూడబ్ల్యూజే సంఘం సీఎం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని జిల్లాలోని జర్నలిస్టులు పోస్ట్ కార్డుల ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్‌గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అడప సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణం రాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి దేవునూరి రమేష్, టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు , జర్నలిస్టులు మేకల శ్రీనివాస్, సురేష్‌చారి, వారణాసి శ్రీనివాస్, రాధాకృష్ణచారి, మిలిన్‌కుమార్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులు రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలి

### ఏఈఓ యువరాణి

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త : అర్హులైన రైతులు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల విస్తరణ అధికారి (ఏఈఓ) యువరాణి తెలిపారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని బొడపెల్లి ,గజన్నాథ్‌పూర్ గ్రామాలలో అర్హులై ఉండి ఇంకా రైతు బంధు కోసం నమోదు చేసుకుని రైతుల వివరాలతో కూడిన లిస్టును ఆయా గ్రామసర్పంచ్‌లు మీనా రాజన్న, రవిలకు అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏఈఓ యువరాణి మాట్లాడుతూ జూన్ 19లోపు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు , 18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు రైతు భీమాకు అర్హులని అన్నారు. వచ్చే నెల ఆగస్టు 5వ తేదీ వరకు గడువు ఉన్నందున గ్రామంలో అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, నామిని ఆధార్‌కార్డు, బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్‌లను రైతు భీమా ఫారానికి జతచేసి స్వయంగా ఏఈఓలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అదనపు కలెక్టర్, ఆర్‌డీఓను సన్మానించిన టీఎన్‌జీఓస్ నాయకులు



ఆదిలాబాద్,ప్రభాతవార్త: ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. శ్యామల దేవి, ఆర్‌డీఓ స్రవంతిలను గురువారం ఆదిలాబాద్ టీఎన్‌జీఓస్ సభ్యులు కలెక్టరేట్‌లోని వారి కార్యాలయంలో వేరువేరుగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపినట్లు టీఎన్‌జీఓస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నంద అశోక్, ఎల్ల నవీన్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో సభ్యులు తిరమల్‌రెడ్డి, చంద్రమోహన్, రాజేశ్వర్, నారాయణ, సుజాత, సుమిత్ర, అన్నపూర్ణ, సుజాత, చంద్రశేఖర్, తాలుకా యూనిట్ కార్యదర్శి కొమ్రేవార్ అరుణ్, రూరల్ యూనిట్ అధ్యక్షులు అసూరి ప్రవీణ్,కార్యదర్శి దత్తు పాల్గొన్నారు.

## మత్తడిగూడ ప్రాజెక్టు వైపు ఎవరు పోవద్దు



ఉట్నూర్, ప్రభాతవార్త: ఉట్నూర్ మండలంలోని మత్తడి గూడ ప్రాజెక్టు వైపు ప్రజలు ఎవరు రావద్దని ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు కోరారు. వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న మత్తడి గూడ ప్రాజెక్టును వారు సందర్శించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ రాథోడ్ వినోద్, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్, మత్తడి గూడ సర్పంచ్ యశోద, మోతిరాం పాల్గొన్నారు.

# మీకు బాధ్యత లేదా ..?

**సంవత్సరంన్నర గడుస్తున్నా అందని ప్రమాద భీమా**

**విద్యుత్‌శాఖ అధికారులపై సర్వసభ్య సమావేశంలో మండిపడ్డ సర్పంచ్**

కెరమెరి, ప్రభాతవార్త

గత సంవత్సరంరన్నర క్రితం కెరమెరి మండలం అనార్పల్లి గ్రామానికి చెందిన మారుతి అనే యువకుడు సుల్తాన్‌గూడ ఒక పెళ్లి వేడుకలలో విద్యుత్ ఘాతంతో మృతిచెందాడు. ఆ పేద యువకుడికి కుటుంబం ప్రమాద భీమాకు దరఖాస్తు చేసుకుని సంవత్సరంన్నర గడుస్తున్నా నేటి వరకు ప్రమాద భీమా మంజూరు కాక పోవడంతో విద్యుత్‌శాఖ సబ్ ఇంజనీర్ రమేష్‌ను అనార్‌పల్లి సర్పంచ్ శేషారావు ప్రమాద భీమా ఎందుకు మంజూరు చేయలేదు మీకు బాధ్యత లేదా అని నిలదీశారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ పెందూర్ మోతిరామ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ సబ్ ఇంజనీర్ రమేష్ తమ నివేదిక వినిపిస్తుండగా కెరమెరి ఎఫ్ఆర్ఓ మజారుద్దీన్ సంవత్సరం కాలంగా తన క్వార్టర్‌లో విద్యుత్ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నానని, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని అప్లై చేసుకున్న కనెక్షన్ ఇవ్వట్లేదని వాపోయారు. ఈజీఎస్ ఏపీఓ మాట్లాడుతూ హరితహారంలో మూడు లక్షల మొక్కలను రోడ్డుకు ఇరువైపులా ప్రతి గ్రామ పంచాయతీలో నాటామన్నారు. ప్రతీ చిన్నకారు రైతులకు ఎస్‌సీ,ఎస్‌టీలకు ఉచితంగా పండ్ల మొక్కలు ఇవ్వనున్నట్లు తెలిపారు. బీసీలకు 90శాతం సబ్సీడి ఉచితంగా 10 శాతం డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ




హట్టి గ్రామంలో కట్టాల్సిన అంగన్వాడీ భవనాన్ని , పట్టిగూడాలో గ్రామంలో కట్టాలని హట్టి గ్రామంలో గర్భిణి స్త్రీలు, బాలింతలు సుమారు 5 కిలోమీటర్ల దూరం నడిచి పోషకాహారం తీసుకోలేక పోతున్నారని , గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నిర్మించాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎంపిటిసి ఇష్తేకార్ అహ్మద్ మాట్లాడుతూ మండలంలోని గిరిజన ఇతరులకు రైతుబంధు, రైతు భీమా కల్పించేలా తీర్మాణం చేయాలని కోరారు. వైద్యాధికారి వినోద్ మాట్లాడుతూ వర్షాకాలం డయేరియా, కండ్లకలక వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని కరోనా వైరస్ లా ఇది కూడా అంటువ్యాధి కావున ప్రజలు భౌతిక దూరం పాటిస్తూ శుభ్రత పాటించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి దుర్పతాబాయి, ఎంపిడిఓ మహేందర్, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కెరమెరి ఎస్ఐగా విజయ్‌కుమార్

కెరమెరి, ప్రభాతవార్త :




కెరమెరి ఎస్ఐగా విజయ్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. చింతలమానేపల్లి మండలం నుండి కెరమెరి బదిలీపై రాగ ఇక్కడ పనిచేసిన ఎస్ఐ వెంకటేష్ బదిలీపై చింతలమానేపల్లికి బదిలీపై వెళ్లారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు వ్యవహరించాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :




వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు వ్యవహరించాలని జడ్పి చైర్మన్ కోవలక్ష్మి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశంలో ఎంపీపీ మల్లికార్జున్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సమావేశంలో ప్రతీ శాఖకు చెందిన అధికారి హాజరయ్యేలా చూడాలని ఎంపీడీఓకు సూచించారు. మండల అధికారులు అందుబాటులో ఉంటేనే ఆ సమస్యపై చర్చించి పరిష్కారం అయ్యేలా చూడొచ్చని తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మాణిక్ గూడా వద్ద రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , ఆసిఫాబాద్ నుండి తుంపెల్లికి వెళ్లే గూడెంఘాట్ వంతెన చిన్నపాటి వర్షానికి మునిగిపోతుందని దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ఆర్అండ్‌బి అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. తుంపెల్లి వద్ద వంతెన నిర్మాణానికి ఎస్టీమేట్లు తయారు చేసి పంపించాలని సూచించారు. ఎంపీపీ మల్లికార్జున్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు లేకపోవడంతో ఇప్పటి వరకు ముగ్గురు మృతిచెందారని గుర్తుచేశారు. మండలంలోని ప్రతీ రైతుకు యూరియా డీఏపీ అందేలా వ్యవసాయశాఖ అధికారులు చూడాలని సూచించారు. మండల అభివృద్ధి పై ప్రతీ శాఖ అధికారి కృషిచేయాలని పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు.

**సమావేశంలో ప్రజా ప్రతినిధులు చర్చించిన అంశాలను పరిశీలిస్తే**

బూరుగూడ గ్రామ పంచాయతీలో ఇప్పటి వరకు యూరియా డీఏపిని పంపిణీ చేయలేదని, చిలాటి గూడ గ్రామ పంచాయతీలో పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని మన ఊరు మనబడి సంబంధించిన పనులను పూర్తి చేయాలని , జెండగూడ గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాల భవనం పై కప్పు శిథిలావస్థకు చేరుతుందని, మండల వ్యాప్తంగా టీచర్ల కొరత ఉన్న పాఠశాలలను గుర్తించాలని, మిషన్ భగీరథ నీళ్ల గ్రామాలోలన సరఫరా కావడం లేదని, జెండాగూడ, అప్పపల్లి గ్రామాల్లో నూతనంగా కరెంటు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి వాటి చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని, కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించి పనులకు గాను నిధులు మంజూరు చేయలేదని, గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కు మారుమూల ప్రాంతాలకు వెళ్లే రహదారులు పూర్తిగా దెబ్బతిన్నఆయని, మండలం వ్యాప్తంగా పలు గ్రామ పమపంచాయతీలో అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్ల కొరత ఉందని పలు సమస్యలను ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, డిప్యూటీ తహసీల్దార్ పోచయ్య, ఎంపిడిఓ శశికళ మార్కెట్ కమిటి చైర్మన్ గాదవేని మల్లేష్, వైస్ ఎంపిపి సుంకరి మంగ పెంటయ్య, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాదన్నపేట చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, జులై 27, ప్రభాతవార్త



మాదన్నపేట చెరువును ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు.గత కొద్ది రోజులుగా కుండపోత వర్షాల కారణంగా నర్సంపేట మండలంలోని మాదన్న పేట చెరువు కట్టను గౌరవ ఎమ్మెల్యే, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి గురువారం పరిశీలించారు.రెవెన్యూ, పోలీస్, వైద్య బృందం నిత్య పర్యవేక్షణ చేయాలని,ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.అనంతరం మాదన్నపేట చెరువు కట్టపై ఉన్న మైసమ్మతల్లికి ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు.పరిశీలనలో ఎమ్మెల్యే వెంట ఆర్డీవో, తహసీల్దార్, స్థానిక కౌన్సిలర్, సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జులై 27, ప్రభాతవార్త

ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్‌సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఈస్ట్ జోన్ డీసీపీ మురళీధర్ అన్నారు. గురువారం గత రెండు రోజులుగా వలుగు పోస్తున్న మాదన్నపేట చెరువును సందర్శించి ఆయన హెచ్చరికలు జారి చేశారు. మత్తడి వద్ద ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా చూసుకోవాలని డిసిపి సిబ్బందికి సూచించారు.వరద ఉధృతి తీవ్రంగా ఉన్నందున మత్స్యకారులు, యువకులు చెరువుల్లో ప్రవేశించకూడదన్నారు. డీసీపీతో పాటు స్థానిక ఏసిపి తిరుమల్, సిఐలు పులి రమేష్, సూర్యప్రసాద్‌లు ఉన్నారు.

## రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

నర్సంపేట, జులై 27, ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహరాములు అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్‌నడ్డా, జాతీయ కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజ్‌కుమార్ చౌహాన్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్‌రెడ్డి, తెలిపిన విధంగా ప్రధాని నరేంద్రమోడి రాజస్థాన్ రాష్ట్రంలో సీకర్ నుండి ఈ దిగువ తెలిపిన రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారు. దీని వర్చువల్‌గా నర్సంపేట పట్టణంలోని గ్రోమోర్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధి యొక్క 14వ విడుత రైతు ఖాతాల్లో జమ చేశారు. దీనిని వీక్షించిన నర్సంపేట పట్టణ రైతులు సోదరులు 8.5 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి యొక్క 14వ విడుతను రైతుల ఖాతాలలో జమ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహరాములు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, కల్లవర్ల రామానంజనేయులు, కిసాన్ మోర్చా అధ్యక్షులు కందికొండ శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, జులై 27, ప్రభాతవార్త



ఎడతెరిపి లేని కుంభవృష్టి వర్షం కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అక్కల్‌చెడ గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్ అన్నారు. రెండు రోజులుగా కురిసిన అతి భారీ వర్షంతో గ్రామంలో వరద తాకిడి కొనసాగింది. దీంతో గురువారం ఉదయమే గ్రామ సర్పంచ్ గ్రామంలో వాడ వాడన సందర్శించారు. లోతట్టు ప్రాంతాలు నీటి ముంపుకు గురికాగా ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక అక్కల్‌చెరువు రాళ్లకుంట, గొట్లకుంటలను సందర్శించి వాటిని పరిశీలించారు. రెవిన్యూ యంత్రాంగం అందుబాటులో ఉంటూ తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కూలిన ఇండ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుతం యావత్ ప్రజానికం క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నారన్నారు. మరో రెండు రోజుల పాటు ఇదే పరిస్థితులు ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కాగా ఇల్లుకూలిపోయిన బాధితులకు ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు మంజూరి చేయాలన్నారు. విరిగిన విద్యుత్ స్తంబాల స్థానంలో మరమ్మత్తు పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, ఉపసర్పంచ్ బానోతు వీరన్న, బాదావత్‌వీరునాయక్, తేజావత్ శివ, ఇస్లావత్ వీరు, భద్రు, సంతోష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లతొలగింపు పనులు వేగవంతం

చెన్నారావుపేట, జులై 27, ప్రభాతవార్త

రోడ్డపై పడిన చెట్ల తొలగింపు పనులను బుధవారం ఖాదర్‌పేట గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి ఆధ్వర్యంలో వేగవంతం చేశారు. గత రాత్రి కురిసిన అకాల భారీ వర్షానికి తోడు పెనుగాలులతో విద్యుత్ స్తంబాలు నెలకొరగా పలు చెట్లు విరిగి రోడ్లపై పడిపోయాయి. దీంతో నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారిపై చెట్లు విరిగి పడటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడసాగారు. ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వెంటనే నివారణ చర్యలు చేపట్టారు. స్థానికుల సహాయంతో చెట్లను తొలగించగా ట్రాక్టర్ ట్రోజర్ సహాయంతో రోడ్లపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు చింత మహేందర్, సీనియర్ నాయకులు పెంతల బుచ్చిరెడ్డి, సింగిరెడ్డి ప్రతాప్, రవి, కూన శ్రీను, కూన రాజు, తోటకూరి రాజేష్, కూన రాజయ్య, రవికుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి ప్రాంతాన్ని సందర్శించిన డీసీపీ

ఖానాపురం, జులై 27, ప్రభాతవార్త

గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పాఖాల సరస్సు ప్రమాద స్థాయిలో మత్తడి పోస్తుండటంతో పోలీసులు పర్యటకులను మత్తడి ప్రాంతానికి దూరంగా ఉంచుతున్నారు. గురువారం మత్తడి ప్రాంతాన్ని డీసీపీ మురళీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ సరస్సు మత్తడి ప్రాంతానికి పర్యటకులు దూరంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలు కూడా అత్యవసరం అయితేనే బయటికి వెళ్లాలని అన్నారు. అనంతరం నర్సంపేట కొత్తగూడెం రహదారిపై పాఖాల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అటు వైపు రాకపోకలను నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి తిరుమల్, దుగ్గొండి సిఐ సూర్యప్రసాద్, నర్సంపేట సిఐ పులి రమేష్,పాల్గొన్నారు.

## లక్షయాభైవేల సిఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే

నర్సంపేట, జులై 27, ప్రభాతవార్త

వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం ఒక వరంలా మారిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన నానబోయిన కోమలకి ఒక లక్ష 50వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను పట్టించుకోరా..!

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** గతవారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వాటర్ లీకేజీలు అవుతున్న పట్టించుకోవడం లేదని, నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జడ్పీటీసీ అర్క పుష్పలత డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాయకులతో కలిసి సందర్శించారు. ఈసంద ర్భంగా జడ్పీటీసీ అర్క పుష్పాలతా మట్లాడారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కారణంగా ఆస్పత్రిలోని పైకప్పులు నుంచి నీరు



లీకేజ్ అవుతుందన్నారు. ఈవాటర్ లీకేజీల వల్ల మెటర్నిటీ వార్డులో బాలింతలు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే రేఖానాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, పీఓ చాహత్ బాజాపాయ్‌లు వెంటనే ఇంద్రవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆరెల్లి రాజలింగం, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, జిల్లా స్వచ్ఛ భారత్, జిల్లా కన్వీనర్ దీపక్ సింగ్ షేకావత్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అడవ్ చంపత్‌రావు, మాజీ ఉప సర్పంచ్ మస్కే రాజవర్ధన్ పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్

సిర్పూర్(టి), ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండలంలోని పలు గ్రామాల్లో గురువారం జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు పర్యటించారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెన్‌గంగా పరివాహక ప్రాంతాల్లో వరద చేరడంతో ముంపుకు గురైన పరిశీలించారు. ముంపు ప్రాంతానికి గురవుతున్న వెంకట్‌రావుపేట వంతెనలు మరియు వంతెనలు పరిశీలించారు. రైతులు వేసిన పంట మూడు రోజులుగా పత్తి చేనులో నీళ్ల నిలవడంతో పంట పూర్తిగా కుళ్లిపోవడం జరుగుతుందని రైతులు అన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుళ్తామని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ రియాజ్‌అలీ, ఎంపిడిఓ రాజేశ్వర్, ఆర్ఐ ముబిన్, హైమత్ వార్డు సభ్యులు ఇఫ్హాత్ హుస్సేన్, రెవెన్యూ సిబ్బంది, చంద్రశేఖర్ ఓం ప్రకాష్, తదితరులు ఉన్నారు.

## స్వర్ణ ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భారీ వర్షాలకు నిర్మల్ జిల్లాలో నదులకు వరద పోటెత్తుతుంది. నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎస్సారెస్పీ, కడెం, గడ్డెన్నవాగు, స్వర్ణ ప్రాజెక్టులలోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి జిల్లాలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. స్వర్ణ ప్రాజెక్టును మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పరిశీలించారు. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో అండ్ అవుట్‌ఫ్లో పై నీటిపారుదలశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా ప్రాజెక్టులోకి భారీగా వరద వస్తుండడం వల్ల ముందే గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టుల పరివాహక ప్రాంత పరిధిలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో వరదల సందర్భంగా ఎలాంటి విపత్తు నైనా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని పేర్కొన్నారు.

# చిట్టిదైన గట్టిగా నిలబడిన కడెం ప్రాజెక్టు

**- ప్రాజెక్టుకు తగ్గిన వరద తాకిడి**
**- ఊపిరి పీల్చుకున్న ప్రజలు, అధికారులు**
**- అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ ప్రజలు**

ఖానాపూర్, ప్రభాతవార్త :

కడెం ప్రాజెక్టు ప్రమాదం నుంచి బయటపడింది. ప్రకృతి సహకరించడంతో ముంచుకొస్తుంది అనుకున్న ముప్పు నుంచి ప్రమాదం తప్పించుకున్నట్లు అయ్యింది. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు రికార్డు స్థాయిలో వరద నీరు చేరుకున్న విషయం తెలిసిందే. 64 ఏళ్ల తర్వాత ఈ స్థాయిలో వరదనీరు చేరడం ఇదే తొలిసారి కావడం విశేషం. వరద నీరు తీవ్రంగా పోటెత్తడంతో ప్రాజెక్టు మనుగడే ప్రమాదకరంగా మారిందనే అబి ప్రాయాలు వెల్లడ య్యాయి. దీంతో కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవించారు. అయితే ప్రకృతి సహ కరిం చడంతో కడెం ప్రాజెక్టు ప్రమాదం నుంచి బయట పడింది. ప్రాజెక్టు వరద ఇన్‌ఫ్లో తగ్గింది. డ్యామ్‌ను డేంజర్ జోన్ నుంచి కాపాడేందుకు నీటి మట్టాన్ని తగ్గించేందుకు అధికారులు చర్యలు మొదలుపెట్టారు. కడెం ప్రాజెక్టుకు ప్రమాద ముప్పు తప్పడంతో జిల్లా యంత్రాంగం ఊరిపి పీల్చుకుంది.

**- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి నిరసన సెగ...**



కడెం ప్రాజెక్టుకు మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ చేరుకోవడంతో ప్రజలు అక్కడికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేఆరు. కడెం ప్రాజెక్టు ఈ దుస్థితికి ప్రధాన కారణం, అధికారుల అధికార పార్టీ ప్రజాప్రతినిధులేనని మంత్రి, ఎమ్మెల్యే రేఖానాయక్‌లకు వ్యతిరేకంగా కడెం మండల కేంద్రంలో గురువారం ఉదయం డౌన్ డౌన్ నినా దాలను స్థానిక ప్రజలు కాన్వాయ్‌ను అడ్డ గించారు. గత సంవత్సరం జరిగిన ప్రమాదకర పరిస్థితిని దృష్టిలో పెట్టుకోక పోవడంతో ఈ సంవత్సరం కూడా ప్రాజెక్టు కొట్టుకుపోయే పరిస్థితి వచ్చిందని ప్రజలు ఆందోళన చేపట్టారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే రేఖానాయక్ కాన్వాయ్‌ని అడ్డుకుని ఆందోళన చేశారు. పోలీసులు భారీ బందోబస్తు మద్య మంత్రి కాన్వాయ్‌ని ప్రాజెక్టు వద్దకు తీసుకువెళ్లారు. అడ్డుకున్న పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది.

**- ఊపిరి పీల్చుకున్న అధికారులు...**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టుకు రికార్డుస్థాయిలో వరదవచ్చింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో గతంలో ఎన్నడూ లేనివిధంగా 64 ఏళ్ల రికార్డునడు బద్దలు చేస్తూ వరదనీరు వచ్చిచేరడం జరిగింది. వరదనీరు తీవ్రంగా పోటెత్తడంతో ప్రాజెక్టులో నీటిమట్టం ప్రమాదస్థాయిలో ఉందని అధి కారులు ప్రకటించి ప్రాజెక్టు దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సురక్షిత ప్రాంతా లకు వెళ్లాలంటూ అధికారులు అన్నారు. ప్రాజెక్టు వద్ద సైరన్ మోగించారకు. దీంతో ప్రాజెక్టు సమీపంలోని గ్రామాల ప్రజలు తమ ఇళ్ల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. వరద ఇంకా పెరిగితే సమీప గ్రామాలకు ప్రమాదం పొంచి వుందని అధికారులు పేర్కొంటున్నారు. అధికారుల హెచ్చరికల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. ప్రాజెక్టు సేఫ్ అని తెలియగానే ఊపిరి పీల్చుకున్నారు



## ఇండ్లలోకి చేరిన వరద నీరు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బుధవారం కురిసిన వర్షానికి నేరడిగొండ మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో కొన్ని కుటుంబాల ఇండ్లలోకి వర్షపు నీరు నిండిపోయింది. కుటుంబీకులు వర్షపు నీటితో జాగారం చేశారు. వర్షపు నీటిని బయటకు పంపడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు

## సవారీబంగ్లా షెడ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సవారి బంగ్లా షెడ్‌ను ఎమ్మెల్యే జోగురామన్న గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. కులమతాలు పార్టీకలు అతీతంగా జరిగే పండుగల్లో మొహరం పండుగ స్ఫూర్తినిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మారి శెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీ రాములు, నాయ కులు చంద్రయ్య, ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలి

**- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న**

జైనథ్, ప్రభాతవార్త:



భారీ వర్షాలు కురుస్తున్న వేళ అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు ప్రజ లకు అందు బాటులో ఉంటూ సమస్య లను ఎప్పటి కప్పుడు పరిష్క రించాలని ఎమ్మెల్యే జోగురామన్న సూచించారు. జైనథ్ మండలంలోని తర్నం బ్రిడ్జి వద్ద వాగు ఉధృతిని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా జోగురామన్న మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. రైతులు అధైర్యపడవద్దని సూచించారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ చంద్రయ్య, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే జోగురామన్నను కలిసిన అదనపు కలెక్టర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఇటీవల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీక రించిన శ్యామల దేవి గురువారం ఎమ్మెల్యే జోగు రామన్నను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించిన అనంతరం పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జైనథ్ ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, నాయకులు వెంకట్‌రెడ్డి ఉన్నారు